# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

సోమవారం 6 నవంబర్ 2023
MONDAY, NOVEMBER 6, 2023 | MAHABUBABAD | పేజీలు PAGES : 12


## బీఆర్ఎస్‌లోకి వలసల వెల్లువ

- పాలకుర్తి నియోజకవర్గంలో ఖాళీ అవుతున్న విపక్షాలు
- తొర్రూరులో 500 మందిని పార్టీలోకి ఆహ్వానించిన పలికిన మంత్రి ఎర్రబెల్లి
- కాంగ్రెస్ సహా వివిధ పార్టీలు, సామాజిక సంఘాల నేతల చేరిక

2



తొర్రూరు: బీఆర్ఎస్‌లో చేరిన మహిళలు, యువకులు, కాంగ్రెస్ శ్రేణులతో బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## మహిళా సాధికారతే కేసీఆర్ లక్ష్యం

- పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి వరం
- ఒంటరి మహిళలు వృద్ధులకు ఆసరాతో అండ
- డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

మరిపెడ మున్సిపల్ కేంద్రంలో మాట్లాడుతున్న డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్. రెడ్యానాయక్



## కాంగ్రెస్ అభ్యర్థి కీలుబొమ్మ

- ఆయన గెలిస్తే ఏం కావాలన్నా అడుక్కోవాల్సిందే..
- బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే పింఛన్ పెంపు
- సన్నబియ్యం, పేద మహిళలకు నెలకు రూ.3వేలు
- రూ.400కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.15లక్షలకు పెంపు
- మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

లక్ష్మీపురంలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

# ప్రచార హోరు

### గులాబీమయమవుతున్న ఊరూవాడ

- దూసుకెళ్తున్న డోర్నకల్, మహబూబాబాద్ అభ్యర్థులు
- బ్రహ్మరథం పడుతున్న ప్రజలు
- ఆప్యాయంగా పలుకరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న రెడ్యానాయక్, శంకర్‌నాయక్

12లో

గెలుపేలక్ష్యంగా బీఆర్ఎస్ అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఊరూరా, వాడవాడలా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. డోర్నకల్ అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్, మహబూబాబాద్ అభ్యర్థి శంకర్‌నాయక్ గ్రామాలు, తండాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ, పదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, ప్రస్తుత ఎన్నికల మ్యాఫెస్టోను వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆదివారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని 5, 6వ వార్డులో స్థానిక కార్యకర్తలు, మహిళలతో కలిసి ప్రచారం నిర్వహించారు. మహిళా సాధికారతే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, కల్యాణలక్ష్మి, ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు వంటి పథకాలతో వారికి పెద్దపీట వేసిందన్నారు. ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ గూడూరు మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయని శంకర్‌నాయక్ ధీమా వ్యక్తం చేశారు. మహబూబాబాద్‌లో ప్రస్తుత కాంగ్రెస్ అభ్యర్థి ఒకరి చేతిలో కీలుబొమ్మగా మారాడని, ఏం కావాల్సినా అడుక్కోవాల్సిందేనన్నారు.

- గూడూరు/మరిపెడ, నవంబర్ 5





మహబూబాబాద్ ఎమ్మెల్యే పాత క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతున్న జిల్లా సమన్వయ కర్తలు సీతారాంనాయక్, నరేశ్‌రెడ్డి

## గిరిజనులు రేవంత్‌రెడ్డికి బుద్ధి చెప్పాలి

- కేసీఆర్ పాలనలోనే గిరిజనుల అభివృద్ధి
- ఆలోచన చేసి ప్రజలు ఓటు వేయాలి.. మళ్లీ గెలిచేది బీఆర్ఎస్ పార్టీయే..: జిల్లా సమన్వయ కర్తలు అజ్మీరా సీతారాంనాయక్, నూకల నరేశ్‌రెడ్డి

12లో

## సీఎం కేసీఆర్ ప్రజల పక్షం

- తెలంగాణ ప్రజలను ఆదుకున్నది.. సాదుకున్నది ఆయనే
- నాడు ప్రభాకరన్న పోడు చేయిస్తే.. నేడు బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టాలిచ్చింది.. తుది శ్వాస వరకు ప్రజా సేవకే నా జీవితం అంకితం
- గిరిజన, గిరిజనేతరులకు పోడు పట్టాలు అందించడమే లక్ష్యం.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

12లో





ములుగు మండలం లాలాయి గూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి



ఇల్లెందు ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియపై పూల వర్షం కురిపిస్తున్న ప్రజలు

## గిరిజనుల అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం

- గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే
- తండాలను, గూడేలను పంచాయతీలుగా మార్చారు
- ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు
- ఇల్లెందు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్

9